# ఆనాటి (మారిన) గోదావరి

బి.హరివెంకట రమణ

రాత్రి పదిగంటలకు...
నాంపల్లి నుంచి బయలుదేరిన ప్రయివేట్ ట్రావెల్స్...పబ్లిక్ రోడ్‌పై సిటీ శివారు కొచ్చేసరికి స్పీడందుకుంది. బస్ సిటీని దాటిపోతుంటే కాస్త రిలీఫ్ మొదలయింది. సీట్ పుష్ చేసి వెనక్కివాలాను. సీజన్ కాకపోవడంతో బస్ రద్దీగా లేదు... మళ్ళీ సూర్యాపేటలో ఆపేవరకూ ఆలోచనల ప్రవాహంతో ఎక్కడైనా ప్రయాణం చేయవచ్చు.

కాలుష్యంలేని గాలి ముఖానికి చల్లగా కొడుతోంది. బస్సు ముందుకురుకుతుంటే నా ఆలోచనలు అంతే వేగంగా వెనక్కి వెళ్ళసాగాయి. నేనిప్పుడు వైనతేయ... గోదావరి పక్కనే ఉన్న మా ఊరికి ప్రయాణం కట్టాను. ఊరంటే నా సొంత ఊరు కాదు... ఆ ఊరిలో మా అమ్మమ్మ ఉంటోంది. చదువూ... ఉద్యోగాల గొడవలో చాలాకాలం మా ఊరు వెళ్ళలేదు నేను.

ఫోన్‌చేసి... ''ఎలా వున్నావు అమ్మమ్మా'' అంటే చాలు...

''బాబా... బాగానే ఉన్నాను బాబా అంటోంది. నే బతికుండగా చూడటానికి రావా...'' అని అడిగింది.

ఇక బాగోదని... ఇలా ప్రయాణం కట్టాను. సిటీ అవుట్‌స్కర్ట్స్ దాటి చిన్న చిన్న విలేజ్‌లన దాటుకుంటూ వెళిపోతోంది బస్సు. దగ్గర్లో ఎక్కడా 'సెల్ టవర్స్' లేవనుకుంటాను. లాస్ట్ సీట్‌లోనున్న పాసింజర్ హలో... హలో అని అరుస్తున్నాడు సిగ్నల్ అందక. ముందు సీట్‌లో నిద్రపోతున్న అతను ఓసారి వెనక్కి చిరాగ్గా చూసి... కాళ్ళు ఎదరసీటుకి తన్నిపెట్టి మళ్ళీ కళ్ళుమూసు కున్నాడు.

బస్సు కిటీకలోంచి చందమామ అందంగా కనిపిస్తూ బస్సుకు తోడొస్తున్నాడు. బస్సు వేగంగా ముందుకెళుతున్నా చందమామ మాత్రం ప్రశాంతంగానే వస్తున్నాడు.

గోదావరి పక్కనే ఉన్న మాఊరు మరే పల్లెటూరు కాదు. మెయిన్ రోడ్డుకి అటూ ఇటూ పరచుకున్న ఊరు పక్కనుంచి ప్రవహించే గోదావరితో సంబంధంలేకుండా ధవళేశ్వరం నుంచొచ్చే పంటకాలువ, నీరు కాలువ పక్కనే ఉన్న బస్టాప్. ఆ చుట్టుపక్కలనున్న పల్లెలకి సెంటరైన మా ఊర్లో సినిమా హాలే పెద్ద దిక్కు. ఏ సినిమా అయినా సరే రెండు రోజులకోసారి మారిపోతుంది. అమ్మమ్మ-తాతయ్యల ఇల్లు మెయిన్‌రోడ్‌ని ఆనుకుని ఉంది. ఇంటెదురుగా రోడ్డవతల సినిమాహాలు. హాలు ముందు మరుసటిరోజు మారిపోయే సినిమాని పోస్టరులు అంటించేవాడు ముక్కలు ముక్కలుగా మైదా కలిపి రాస్తుంటే... పోస్టర్ పూర్తయ్యే వరకూ అక్కడే నుంచోటం చిన్నప్పటి పెద్ద సరదా.

మెయిన్‌రోడ్‌పక్కనే ఇల్లయినా అమ్మమ్మ-తాతయ్యల ఇంటి వెనుకంతా కొబ్బరితోటా... పచ్చటి వరిచేలూను. వేసవి సెలవులలో మా ఊర్లో జనరేటర్‌తో నడిచే సినిమా హాలులో తప్ప ఇంకెక్కడ కరెంటు ఉండేది కాదు. దాంతో ఆరున్నరకల్లా రాత్రి భోజనాలు పూర్తయిపోవలసిందే. కరెంటు పోయినా చేలమీంచి వచ్చే చల్లటిగాలితో మడత మంచంమీద పడుకుంటే హాయిగా నిద్దరపట్టేసేది.

నల్లటి చలువరాతి విగ్రహంలా ఉండే తాతయ్య టైమింగ్స్ సిటీనుంచొచ్చిన మాకు చిత్రంగా అనిపించేవి. తెల్లారగట్ట మేం లేచే సమయానికే డొక్కులూనా వేసుకుని పొలానికెళ్ళిపోయేవాడు. పదిన్నరకు వచ్చి స్నానం చేసి తెల్లటి- లాల్చీ పైజమా వేసుకుని పేపర్ చదవడం, జమా ఖర్చులు చూడటం.అలా చూస్తూ...చూస్తూ కుర్చీలోనే గురకపెట్టి నిద్రపోయేవాడు. మధ్యాహ్నం మూడు గంటలవుతుండగా రేషన్‌కార్డులు తాకట్టుపెట్టి అప్పులిమ్మని అడిగేవాళ్ళు.

యానాదోళ్ళు, ఎరకలోళ్ళు, భార్యాభర్తల గొడవలతో వచ్చేవోళ్ళు... అయ్‌గారూ... పిల్లని ఏలుకోడంలేదండి... ఆడ్ని పిలిపించి మాటాడించండి అని బాధపడే అమ్మా అయ్యలు. ఇలా సాయంత్రందాకా సందడిగా ఉండేది. పెళ్ళికుదిరింది దగ్గరుండి ఆశీర్వదించండయ్యా అని ఆప్యాయంగా పిలిచే పాటకజనం... ఇద్దరు పాలేర్లను అదిలిస్తూ... కేకలేస్తూ... విసుక్కుంటూ... మంచి హడావుడిగా రోజు గడిచిపోయేది.

సాయంత్రం గోదాట్లో స్నానాలు చేసి వచ్చేవాళ్ళం... పెరటిపొయ్యిలో పనస పిక్కలు కాల్చుకుతినడమో, అమ్మమ్మ వండిన పాకుం డలో తింటూ మడత మంచాల మీద కబుర్లు చెప్పుకునే వాళ్ళం. సూర్యుడు పొద్దుగూకక ముందే తాతయ్య అన్నం తినేసి మార్కెట్‌లోకి వెళ్ళిపోయేవాడు.

సడెన్‌గా బస్‌లో లైట్లు వెలిగాయి. దారిపక్కనున్న దాబా దగ్గర బస్ ఆపాడు. బస్ ఆపడమే తరువాయి ప్రకృతి పిలుపుకు జనం తలోపక్కా మళ్ళారు. దాబాలో వాడేం వండుతున్నాడో జనమేం తింటున్నారో తెలీదు... కరువు ప్రాంత జనాభాలాగ ఉందక్కడి పరిస్థితి. ఓ బిస్కట్ పాకెట్ కొని టీ తాగుతూ కూర్చున్నాను. డ్రైవర్ హారన్ మోతతో బస్ నిండుకుని బయలుదేరింది.

సుదీర్ఘమైన మధ్యాహ్నాలు సాయంత్రాలు జనంతో వారి మాటలతో దొర్లిపోయేవి. అమ్మమ్మ-తాతయ్యలకు కొత్త దంపతులకు బట్టలు పెట్టడమంటే చాలా ఉత్సాహంగా ఉండేది. ఎవరైనా బాగా ఇబ్బందులు పడుతున్నా మంటే కాస్త బియ్యం-పప్పులు ఇచ్చి పంపించేది అమ్మమ్మ. పక్షుల అరుపులు, కాకుల గోల... రాత్రయితే కీచురాళ్ళ రొద ఊరంతా వినిపించేది.

రోడ్డుపక్కన మడుగుకాలువ దగ్గర కప్పల బెకబెకలు వింటూ ఎంతసేపు ఉండిపోయేవాడినో నాకే తెలీదు. రాత్రి ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు... పొలాల వెనుక సూర్యోదయం అవుతుండగా ఊరొచ్చింది. ఎంతో కాలానికి నన్ను చూసిన అమ్మమ్మ ఊర్లో కబుర్లన్నీ రోజంతా చెప్పింది. ఇపుడు తాతయ్య కట్టిన ఇల్లులేదు. మూడంతస్తుల బిల్డింగ్ కట్టి పై వాటాలు రెండూ అద్దె కిచ్చేసి కింద వాటాలో మావయ్య ఉంటున్నాడు.

ఆ వాటాలోనే అమ్మమ్మ ఉండటానికొక గది. ఆమెకు సపర్యలు చేయడానికి ఒక పనిమనిషి. అంతా సౌకర్యంగానే ఉంది. వేళకు మందులు, అపుడపుడు ఇంటికి వచ్చి బీపీ, షుగరూ చెక్ చేసే డాక్టరు. కాని అమ్మమ్మకు ఎంతో అసంతృప్తి.... మావయ్యను తిడుతోంది... ఆమె గోడు వినడానికి గోడలు తప్ప ఆ ఇంటిలో ఎవరూ వినరు. పెద్ద నల్లగేటు... నల్లకుక్కను దాటి సాధారణంగా ఎవరూ లోపలికి అడుగుపెట్టరు.

అప్పటి స్నానాల బావిని కప్పేసి... బోరు తవ్వించారు. వెనుక కొబ్బరి చెట్లు... ఎదర మందార చెట్లూ అన్నీ పోయాయి. మట్టిమీద కాలుమోపే పనేలేదు... అంతా గచ్చే... ఆ ఇంటికి ఇపుడు యానాదోడు, ఎరకలోడు... పాటక జనం కష్టం... సుఖం చెప్పుకోడానికి రారు... కొత్తగా పెళ్ళయి నోళ్ళు వచ్చి ఆశీర్వదించమని అడగరు...

## చింతాత జ్ఞాపకాలు...

**నా** పేరు సత్యం!
మా ఇంటి పేరు కవిత్వం!!
మావాడ తెలుగు!
మా ఇల్లు వెలుగు!!
నాకు ముచ్చటగా
ముగ్గురు తాతలు!
అమ్మా నాన్నా నేనూ
మొత్తం వెరశి ఆరు!!

* * *

పెత్తాత తలగడలాంటి తెల్లకాగితాల పుస్తకం
ముందేసుకుని
అదే పనిగా సొదలా రాసుకుపోయేవాడు
(దాన్ని 'తలగడ' అని చింతాతే అనేవాడు)
నడింతాత ఎక్కడికో చూస్తూ
మధ్యమధ్య నిట్టూర్పులు విడుస్తూ
అప్పుడప్పుడూ రాస్తున్న కలాన్ని ఆపేస్తూ
రాసుకుపోయేవాడు
చింతాత వేళ్ళమధ్య వెలిగించిన సిగరెట్ పెట్టుకుని
గుప్పిట మూసి గట్టిగా పీల్చేవాడు
ఓ మారు వదలిన ఆ పొగల కేసి చూసి
చరచరా రాసుకుపోయేవాడు

* * *

పెత్తాత పద్యాలు పకడ్బందీగా రాసేవాడు
(ఆ పద్యాలు ఆయన చదువుకుందుకే అని
చింతాత అనేవాడు)
పైగా పద్యాలు రాసేది ప్రభువులకోసం గానీ
పదిమందికోసం కాదనేవాడు
నడింతాత పద్యాలూ పాటలూ రాసేవాడు
తిండి సరిగ్గా తినేవాడు కాదు
అయినా రోజంతా నెమరేసుకునేవాడు
ప్రభువులకని కొన్నీ ప్రజలకని కొన్నీ విడివిడిగా
రాసేవాడు
చింతాత ఎంచక్కా పాటల్నే రాసేవాడు
'పాటలు పదిమందికీ పంచేందుకర్రా' అనేవాడు
'అందులో నాకూ వాటావుందని'
నవ్వుతూ నా భుజం తట్టిమరీ చెప్పేవాడు
ముగ్గురు తాతలకూ చదవనూ రాయడమే పని
మధ్య మధ్యలో రాయటం ఆపేసి
ఏదో ఆలోచిస్తూ ఉండిపోయేవాళ్ళు
మళ్ళీ ఏవో ఏవేవో ఆలపిస్తూ ఉండేవాళ్ళు
నాకర్థం అయ్యేవికావు వాళ్ళపోకళ్ళు

* * *

అదేమిటో గానీ
చింతాత ఆలాపన మాత్రం నాకు చిత్రంగా తోచేది
అందుకే చనువుగా దగ్గర చేరేవాణ్ణి
చెవులు రిక్కించి మరీ వినేవాణ్ణి
ఆ హోరు చెవులకు గిలిగింతలు పెట్టినట్టుండేది
ఆ విషయం కళ్ళగంతలు విప్పినట్టుండేది
అర్థంకాకపోతే మాత్రం యేం 'అద్భుతం' అనిపించేది
ఆ సంతోషమే నాచేత చప్పట్లు కొట్టించేది
'చేతులు నొప్పెడతాయని' చింతాత కోప్పడేవాడు
చేతులు నొప్పెడతాయని కాదుట!
చప్పట్లూ తాళాలూ మొదట్నుంచీ
చింతాతకు గిట్టనే గిట్టవట!
అమ్మ చెప్పింది అసలు సంగతి
అయినా నేను చప్పట్లు కొట్టడం మాన్లేదు
చప్పట్లంటూ కొడితే చింతాత దగ్గరే కొట్టాలి
చింతాతకే కొట్టాలి
అప్పుడే వాటి విలువ! వాటికి వన్నె!!
అప్పట్నుంచీ చింతాతకూ నాకూ సేయితం
అక్కణ్ణుంచీ నేనూ చింతాతా కలం కాయితం
చింతాత కవిత్వం సెబుతుంటే
బీరువాలో నాన్నదాచిన కొరడా గుర్తొచ్చేది
కబుర్లు సెబుతుంటే కమ్మగా నిద్రపట్టేది
త్ర్వాత్త్ర్వాత తెలిసింది
చింతాత పాటలే పరుసమనీ...
మనసు మా దొడ్డదనీ...
'నేనూ చింతాత అంత కావాలని' అమ్మ తరచూ అనేది
చింతాత అది విని
'నా అంతకాదు నన్ను మించిపోవాలి'
'ఇలాగని' నన్ను పైకెత్తి మరీచూపి
ముద్దెట్టుకునేవాడు
మురిపాలు పంచేవాడు

* * *

నాన్న ఎప్పుడూ పెత్తాత పక్షమే
నలుగురితోనూ అరవ చాకిరీ చేయించుకుని
నానా హింసలూ పెట్టేవాడు
'ఆ నలుగురి కోసమేనిట చింతాత పాటలన్నీ'
అమ్మ చెప్పింది
అమృతంలా తోచింది
చింతాత కాళ్ళను చేతుల్తో చుట్టేశాను
'నేనూ ఆ నలుగురి పక్షమే' అన్నాను
చింతాత చారెడంత కళ్ళుచేసి
చనువుగా దగ్గరకు దీసి
ఛాతీకి మెత్తగా హత్తుకుని
'మనమికనుంచీ ఒక కత్త'న్నాడు
చెప్పొద్దూ! చిత్రమైన అనుభూతది

* * *

"చింతాత రాసేదీ కలంతోనే
పెత్తా రాసేదీ కలంతోనే

62

రోజుకి పన్నెండు గంటలు టీవీలో జనం వచ్చి టీవీలోనే ఏడ్చేసి వెళ్ళిపోతారు. మనిషి తనకు తానే ఏర్పాటు చేసుకున్న పాలరాతి జైలు మనిషి... మాటకు కరువోసిపోయిన పరిస్థితి. ఒక అందమైన గ్రామీణ జీవన సంస్కృతిని చూసిన మనిషికి... ఏం శిక్ష... తాతయ్య కట్టిన ఇల్లు ఓల్డ్ మోడల్ కనుక ఆ ఇంటి పరిమళమూ లేదు. రెండు రోజుల తరువాత బయలుదేరిన నాకు ఊర్లో మరికొన్ని పెద్ద మనుషుల ఇళ్ళు కూడా అలాగే కనిపించాయి. రెండో రోజు సాయంత్రం బస్సు గోదారి వంతెనమీంచి వెళుతుంది... పోస్లే ఊర్లో ఎన్ని మారినా గోదారి మారలేదనుకున్నాను... కాని గోదారి కూడా మారింది... అందమైన ఆ గోదావరి బ్యారేజీపై తాగేసిన సీసాలు... కవర్లూ... కప్పులూ ఎగురుతున్నాయి.

ఒకప్పుడు పండితుల చర్చలకు వేదిక అయిన గోదావరి గట్టు... తాగుబోతుల అడ్డా అయిపోయింది... పగలే మందు గటగటా తాగేసి సమస్యలు మరచిపోతున్న జనాన్ని చూసి గోదారి ఇంకిపోయింది... గోదారి నీరు తగ్గిపోయింది. గాలికి ఓ కన్నీటి చుక్క ఎగిరి గోదాట్లో పడిపోయింది. ■